ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 26 జులై , 2026 | పేజీలు :5

## ఆగస్టు 1న సూర్యాపేట పట్టణంలో ఎఐటియుసి జిల్లా మహాసభలు




**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఆగస్టు 1న సూర్యాపేట పట్టణంలో జరిగే ఎఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కోరారు. శనివారం నేరేడుచర్ల పట్టణంలో మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. భారతదేశంలో కార్మిక వర్గం తీవ్రమైన ఆటుపోటులను ఎదుర్కొంటున్నదని, రక్షణలేని పని, పనికి తగిన ప్రతిఫలం కనీస వేతనాలు లేని ఉద్యోగాలతో, తీవ్రమైన పని ఒత్తిడితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను సవరించి దేశ, విదేశి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకవచ్చి కార్మికుల హక్కులను పాలకులు హరించి వేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు, ఎఐటియుసి సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్, చిలకరాజు శ్రీను, ఎస్‌కె రఫీ, ఎస్‌కె సలీం, అనంతు వెంకన్న, జానిపాషా, నాగులు పాల్గొన్నారు.

# ప్రతీ మొక్క మహావృక్షంలా ఎదగాలి

### సామాజిక కార్యక్రమాల్లో పోలీసులు పాల్గొనడం అభినందనీయం : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట :** శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాజిక కార్యక్రమాల్లో పోలీస్‌లు పాల్గొనడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి ఏకకాలంలో జిల్లా పోలీస్ సిబ్బంది 1500 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్‌పి కె. నరసింహతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు, అడవులు పెంచడం వల్ల పర్యావరణ రక్షణకు, సమృద్ధిగా వర్షాలు కురవడానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి, నాటిన ప్రతి ఒక్క మొక్కను మహావృక్షంలా ఎదిగేలా బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా నమోదు అవుతుందని నీటి ఎద్దడిని తట్టుకొని పండే పంటలవైపు రైతులు ఆలోచన చేయాలన్నారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా ఎస్‌పి కృషి చేస్తున్నారని అందులో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో పోలీస్ క్యాంటిన్, పరేడ్ గ్రౌండ్, జిమ్ లాంటి వసతులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒకేసారి పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం జరిగిందని జిల్లా ఎస్‌పి కె. నరసింహ వివరించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటుతున్నారని తెలిపారు. అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, డిఎస్‌పిలు ప్రసన్న కుమార్, రవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ మగ్దూం అలీ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, సిఐలు రాజశేఖర్, వెంకటయ్య, ఆర్‌ఎస్‌ఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

**వైద్యులు బాధ్యతతో విధులు నిర్వహించాలి : ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** వైద్యులు బాధ్యతతో విధులు నిర్వహిస్తూ సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో ఆర్‌ఎంఓ డాక్టర్ ఉపేందర్‌తో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ జె.వి.డి.ఎస్.ప్రసాద్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, అన్ని విభాగాల హెచ్‌ఓడిలు, ఆర్‌ఎంఓలతో వెబ్‌ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్ విభాగాల్లో శస్త్రచికిత్సలు, వైద్య సేవలు మెరుగ్గా జరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పైథాలజి, బయోకెమిస్ట్రీ విభాగాల అభివృద్ధి, అత్యవసర ఖర్చుల నిమిత్తం రూ.10లక్షల చెక్కును అందజేశారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలని, ప్రతి ఒక్కరూ తప్పక సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన వివిధ విభాగాల హెచ్‌ఓడిలు, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలపై కాలుష్యం వదులుతున్న రైస్‌మిల్లు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో మిర్యాలగూడెం రోడ్డు నందు గల శ్రీలక్ష్మి నర్సింహా గణేష్ పార్ బాయిల్డ్ మోడ్రన్ రైస్ మిల్లు నుండి విపరీతమైన బూడిద, పొట్టు కాలుష్యం వదులుతున్నారు. యాజమాన్యం నిబంధనలకు వ్యతిరేకంగా పొట్టుగది, సరైన బూడిద గది లేకుండా బహిరంగంగా వదులుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాడం ఆడుకుంటున్నారు. కనీస నిబంధనలు కూడా పాటించకుండా కాలుష్యం వదలటం వల్ల పరిసరాల కాలని వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హుజూర్‌నగర్, మిర్యాలగూడెం రాకపోకలు చేసే వివిధ వాహనదారులు కూడా కళ్లలో బూడిద పడి ఇబ్బందులు పడటమే కాకుండా అనేక సార్లు రోడ్డు ప్రమాదాలకు కారణం కూడా ఈ బూడిదే, పొట్టు కాలుష్యమే. గత నెల రోజుల నుండి విచ్చలవిడిగా బూడిదను బహిరంగంగా వదులుతున్నారు. ఈ మిల్లుకు కనీసం ప్రహరిగొడ కూడా లేదు. గత 15 రోజుల క్రితం మిల్లును బూడిద బాధిత పత్రాలను పురపాలక సంఘ కమిషనర్ సతీష్‌కు ఫిర్యాదు ఇస్తే ఆ ప్రదేశాన్ని సందర్శించి పలు సూచనలు, కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలని హెచ్చరించడం జరిగింది. అయినా మిల్లు యాజమాని సూచనలు ఏమాత్రం లెక్క చేయకుండా తన ఇష్టానుసారంగా మిల్లును నడపుతూ కాలుష్యం వెదజల్లుతున్నారు. శనివారం పరిసరాల కాలనీ వాసులు మిల్లు యాజమానిని నిలదీశారు. మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి నర్సింహరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గెల్ల రవి వచ్చి నిబంధనలకు విరుద్ధంగా మిల్లు నడపటం సరైంది కాదని 15 రోజుల్లోగా అన్ని నివారణ చర్యలు తీసుకోవాలని మిల్లు యాజమానికి చెప్పి కాలుష్య బాధితులను శాంతపర్చి అక్కడి నుండి పంపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యడ్ల విజయ్, శ్రీమన్నారాయణ, నాగేశ్వరరావు, ఆంజనేయులు, లాలయ్య, నర్సింహా, శంకర్‌రావు, బుజ్జి పాల్గొన్నారు.



## సహకార సంఘాలను బలోపేతం చేయాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**ప్రజాపక్షం / నల్లగొండ టౌన్:** చేనేత కార్మికుల అభ్యున్నతికి సహకార సంఘాలు మరింత బలోపేతం కావాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం నల్లగొండలోని చర్లపల్లి చేనేత సహకార సంఘం లిమిటెడ్ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.చేనేత కళ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, మన అస్తిత్వానికి ప్రాణవాయువు లాంటిదని అన్నారు.కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి నేసే అద్భుతమైన వస్త్రాలు మన రాష్ట్రానికి దేశస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని కొనియాడారు.చేనేత కార్మికుల సంక్షేమం, వారి జీవనోపాధి బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా వారికి అందేలా సహకార సంఘాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు, నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికమైన ఆహారం



**ప్రజాపక్షం/హాలియా:** అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పులిమామిడి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటగా చిన్నారులు బడిబాట పట్టేది అంగన్వాడి కేంద్రం నుంచేనని అందువల్ల ఆ చిన్నారులు బడి పై మక్కువ పెంచుకునేలా చూడాల్సిన బాధ్యత టీచర్లపై ఉందన్నారు.అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పౌష్టికమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించి వారిని బడికి వచ్చేలా చూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలె అరుణ, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులపై సమీక్ష

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రా భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌డిఎ అడిషనల్ పిడి సురేష్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వలన ప్రస్తుతం వర్షాభావం తక్కువగా ఉన్నందున గ్రామాలలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం పనులు చేపట్టాలని అన్నారు. ఉపాధి కూలీలకు తప్పనిసరిగా పని కల్పించాలని ఆదేశించారు. సన్నకారు రైతులకు గ్రామాలలో ఒకరికి ఉపాధి హామీ పనిలో బావి తీయించుటకు అవకాశం ఉందని తెలిపారు.వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ పనితీరును అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపివో శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిడిఓ చంధీరాణి, పిఆర్‌ఏఈ దామోదర్, ఎంపివో రావుప్ అలీ, ఆర్‌డబ్ల్యూ ఎస్‌ఏఈ భావన, ఏపివో ఇమ్మాన్యుయేల్ పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్ కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాలకృష్ణ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది కుక్కడపు బాలకృష్ణగౌడ్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు సాముల రాంరెడ్డి శనివారం ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించే ప్రజలకు నాణ్యమైన న్యాయసేవలు అందించాలని సూచించారు. నూతనంగా నియమితులైన కుక్కడపు బాలకృష్ణగౌడ్ మాట్లాడుతూ తనను హుజూర్‌నగర్ కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించిన మంత్రి ఉత్తమ్‌కు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు సాముల రాంరెడ్డి, హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు, బార్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరుతడి పంటలపై అవగాహన

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఆరుతడి పంటలపై రైతులందరికి అవగాహన ఎంతో అవసరమని హుజూర్‌నగర్ ఎవో స్వర్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు కురిసే అవకాశం లేనందున రైతులు వరి ప ంటకు బదులుగా ఆరుతడి పంటలు, కూరగాయాలుసాగు చేయాలని సూచించారు. అలాగే ఉద్యానవన శాఖ నుండి లింగగిరి గ్రామ రైతులకు ఉచితంగా ఐదు రకాల కూరగాయల విత్తనాలను సర్పంచ్ మేడి సునిత, లింగగిరి సోసైటీ చైర్మన్ కట్ల గోపాలరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఈవో షేక్ ముస్తాఫా, హార్టికల్చర్ ఆఫీసర్ షేక్ ఇస్మాయిల్, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా సహస్ర కలశ స్నపన మహోత్సవం

**ప్రజాపక్షం/చివ్వెంల** : మండలంలోని శ్రీ ఉండ్రుగొండ లక్ష్మినృసింహ స్వామి దేవస్థానంలో సహస్ర కలశ స్నపన మహోత్సవాన్ని ఆలయ కమిటి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, గునగంటి హేమ సతీష్, కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, నాయకులు అన్నమయ్య రాము, జానయ్య, మద్దెబోయిన శ్రీనివాస్, నాగు నాయక్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# చట్టం ఎవరికీ చుట్టం కాదు




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్ట ప్రారం శిక్షార్హులేనని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీప అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఒక చట్టాన్ని రూపొందించినప్పుడు అందులో పౌరుల హక్కుల విధులపై ఆ చట్టంలో ఉండే అన్ని విషయాలు పౌరులకు తెలిసినట్లుగానే భావించాలని కూడా చట్టంలో పొందుపర్చబడి ఉంటుందని, అందువల్ల ఇది నేరం అని తెలియక తాము తప్పు చేశాము అంటే చట్టం మౌనంగా ఉండజాలదన్నారు. విద్యార్థిని, విద్యార్థులు డ్రగ్స్ వినియోగానికి డ్రగ్స్‌ను కలిగి ఉండటానికి దూరంగా ఉండాలని, అలాగే సాంకేతికతను సన్మార్గానికి వినియోగించాలే తప్ప చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు వినియోగించినట్లయితే శిక్షించబడతారన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే యావజ్జీవ కారాగార శిక్ష, మరణశిక్ష సైతం విధించే అవకాశం ఉన్న ఫోక్సో, నిర్భయ లాంటి కఠిన చట్టాలు అమలులో ఉన్నాయని అందువల్ల విద్యార్థులు నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సొంపంగు రామారావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్‌వి రమణారెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నాగేష్‌రాథోడ్, కుక్కడపు సైదులు, సైదాహుస్సేన్, ఉదారి యాదగిరి, శంకర్‌నాయక్, శివకృష్ణయాదవ్, గోపినాథ్, మహిళ న్యాయవాదులు తెప్పని శ్రీలక్ష్మి, జుట్టుకొండ సంధ్య, స్థానిక ఎస్‌ఐ హనుమానాయక్, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, పార లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఆయన సతీమణి మాధవితో కలిసి పలు ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను శనివారం సందర్శించారు. ముందుగా మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడ అర్చకుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి దేవస్థానాన్ని, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయాల్లో స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని, ప్రాంతంలో శాంతిసౌభాగ్యాలు నెలకొనాలని ప్రార్థించినట్లు తెలిపారు. పూజల అనంతరం ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# బిసిలను ఏకం చేసేందుకే జాతీయ ఒబిసి మహాసభ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీలను ఏకం చేసేందుకే ఆగస్టు 7న బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభ నిర్వహిస్తున్నామని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. బెంగళూరులో జరగనున్న ఈ జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద గోడపత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ దేశంలో సగభాగానికి పైగా ఉన్న బీసీల హక్కుల సాధన కోసం కోట్లాదిమందిని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏకం చేసి ఉద్యమ జ్వాలను రగిలిస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరించడానికి ఏటా ఆగస్టు 7న ప్రతి రాష్ట్రంలో జాతీయ ఓబీసీ మహాసభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, నాగపూర్, హైదరాబాద్, తిరుపతి, అమృత్‌సర్, గోవాలలో నిర్వహించామని, ఈసారి బెంగళూరులో నిర్వహిస్తున్న ఈ సభకు దేశ నలుమూలల నుండి వేలాదిమంది ప్రతినిధులు హాజరవుతారని వెల్లడించారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లు లేకుండా తీసుకొచ్చే మహిళా బిల్లు, డీలిమిటేషన్‌లను ప్రతిపక్షాలు అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ మహిళా సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు సందేనాబోయిన జయమ్మ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రతి విద్యార్థి విద్యతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని నేరేడుచర్ల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.నీరజ అన్నారు. శనివారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలని, నిబద్ధత, నిజాయితీతో భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అధ్యాపకులు పి.వెంకటరమణ, ఎం.సైదులు, కెఎల్‌ఎన్‌రావు, ప్రణతి, శ్రీనివాసులు, వెంకన్న, నర్సింహాచారి, నరేందర్, గణేష్, ప్రసాద్, సునిత, అంజయ్య, వీరు, వెన్నెల, జానకిరామ్‌రెడ్డి, ఆపర్ణ, వీరేష్ పాల్గొన్నారు.



## దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : దాతల సహకారంతో ఆలయాల అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌లో రూ.8లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీవిజయాంజనేయ స్వామి దేవాలయ స్వాగత ద్వారాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చేపడుతున్న అభివృద్ధి పనులకు అందరూ చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జహీర్, నాగుల వాసు, కుంభం రాజేందర్, ఆలయ అధ్యక్షుడు మండల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగవెల్లి దశరథ, కీసర అంజన్ రెడ్డి, పోతుగంటి రామారావు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎండుతున్న నారుమళ్లను కాపాడుకోవడానికి వ్యవసాయానికి 24 గంటల నిరంతరాయ ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవక భూగర్భ జలాలపైనే ఆధారపడి పోసిన నారుమళ్లు, నాణ్యమైన విద్యుత్ లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ప్రతినిధి రాగిరెడ్డి మంగారెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, సీఐటీయూ ప్రతినిధి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి వ్రతం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక హనుమాన్ పేటలోని శ్రీ సాయిబాబా ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన పూజారులు గోవింద్ పాండే, శైలేందర్ అయ్య శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం చీదళ్ల అనంతరాములు, అనంతలక్ష్మి, చీదర్ల వెంకటరమణ, స్వప్న దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ గౌరవ అధ్యక్షుడు మంచుకొండ వెంకటేశ్వర్లు, కోటిరత్నం తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పెండ్యాల పద్మ, గంధం సైదులు, రఘు, కవిత, దియా, ఆతర్వ, కీర్తి అశోక్, గడగోజు పద్మ, ధనలక్ష్మి, నాగమణి, స్థానిక భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** చింత్రియాలలో ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం కావడంపై టీటీడీపీ నాయకుడు పోగుల సైదులు గౌడ్ శనివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎన్టీఆర్ విగ్రహం బొటనవేలును విరగ్గొట్టి ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమని, దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేశారు. తెలంగాణలో వరుసగా ఎన్టీఆర్ విగ్రహాల ధ్వంసం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. పేదలకు రాజకీయ మార్గం చూపిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, సెంటిమెంట్ రగిల్చి పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/పాలకవీడు:** గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, పల్లెల్లే నేడు దేశానికి పట్టుగొమ్మలని ఎంపిడివో లక్ష్మి, సర్పంచ్ చరణ్ నాయక్ లు అన్నారు. శనివారం మండల పరిధిలోని కల్మెంట్‌తండా గ్రామ పంచాయతీ నూతన భవనానికి వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి స్థలాన్ని ఇచ్చిన దాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్‌వి సుబ్బారావు, మాజీ ఎంపిపి భూక్య గోపాల్, స్థల దాత కొల్ల వెంకయ్య, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షపై రాజకీయాలు మానుకోవాలి

**ప్రజాపక్షం/గుండాల;** నీట్ పరీక్ష అంశాన్ని రాజకీయ లబ్ధికోసం ఉపయోగించకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గుండాల బిజెపి మండల అధ్యక్షులు పింగిలి విజయ్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష ముసుగులో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తుందని, దేశ ప్రజలు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి సాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## సిఐని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు



**ప్రజాపక్షం /రామన్నపేట :** రామన్నపేట పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన మోలుగురి రవిని జిల్లా ఎమ్మార్పీఎస్ , ఎమ్ఎస్పీఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రామన్నపేట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుండాలని నాయకులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి శంకర్ మాదిగ, బక్రం శ్రీనివాస్ మాదిగ, ఎరసాని గోపాల్ మాదిగ, కుర్రం లింగయ్య మాదిగ, కొప్పులు చిరంజీవి మాదిగ మరియు మందడి శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**ప్రజా పక్షం/నకిరేకల్ :** పట్టణంలోని శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్‌లో ఈనెల 26న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాపోలు రఘునందన్,రాపోలు మంజుల తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ రాపోలు ట్రస్ట్,మంజుల హాస్పిటల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రేనోవా సెంచురీ హాస్పిటల్స్ ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణుల పర్యవేక్షణలో శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.శిబిరంలో పాల్గొనేవారికి రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం థర్మోగ్రామ్,గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం పాప్ స్మియర్, నోటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయబడతాయన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రభుత్వ పాఠశాలలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోహెన్స్ సిఎస్ఆర్ ఫండ్‌తో ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల అంకిత భావం వల్ల ఈ విద్యా సంవత్సరంలో ఒక్క ఈ పాఠశాలలోనే 120 మంది కొత్త విద్యార్థులు చేరగా, జిల్లా వ్యాప్తంగా సుమారు 10వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని తెలిపారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ నిధుల నుంచి పాఠశాల అభివృద్ధికి రూ.10లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ అశోక్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ, ఎంఇఓ శేషగాని శ్రీనివాస్, కోహెన్స్ ప్రతినిధులు వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జలసిరితో భూగర్భ జలాలు పెంపొందించాలి



**ప్రజాపక్షం/మోటకొండూరు :** ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన అనావృష్టిని జలసిరితో నీటిని వృధా కాకుండా భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్డిఏ పిడి వై.నాగిరెడ్డి అన్నారు ఆయన శనివారం మోటకొండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విబిజి రాంజీ ఐకెపి సిబ్బం దితో ఏర్పాటు చేసిన జలసిరి కార్యక్రమంలో పాల్గొని జలసిరి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా లలో ఇంటింటికి ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, పారంపాండ్లు, బోర్వెల్ రీఛార్జ్ గుంటలు అధికంగా తవ్వి వర్షపు నీటిని భూమిలో ఇంకింప జేయాలని తెలిపారు. రాబోయే సెప్టెంబర్ అక్టోబర్ నవంబర్ మాసాలలో ఉష్ణోగ్రతలు అధికంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, అధిక ఉష్ణోగ్రతలను అధిగమించడానికి గ్రామాలలో చెట్లను విరివిగా పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిర, ఎంపీవో చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ ఆనంద్, ఈసీ గోవర్ధన్, ఏపిఎం ఆనంద్, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్ అసిస్టెంట్లు, వివోఏలు పాల్గొన్నారు.

## పింఛన్లు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/రామన్నపేట :** గీత పనివారలు 20 ఏళ్లు నిండిన దగ్గర నుండి తాళ్ళెక్కుతూ తమ వృత్తిలో భాగంగా 50 ఏళ్ళు వచ్చేసరికి శరీరం ప్రటుత్వం కోల్పోతుందని, నరాలు బలహీనపడి ఇతర పనులు చేసుకోవడానికి కూడా సహకరించవని అందుకోసమే 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని డిమాండ్‌ను గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో గతంలోనే సాధించుకోవడం జరిగిందని, ఆ జీవో యొక్క విలువను గుర్తించి ప్రభుత్వం 50 ఏళ్లు నిండిన గీత పనివారలకు పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని గీత పనివారల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా జీవో నెంబర్ 560 ప్రకారం గీత పనివారలకు తాటి చెట్లు ఈత చెట్ల వనం పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గీత పని వారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య,సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేశం, లగ్గోని యాదయ్య, బాలగోని మల్లయ్య, కూనూరు కృష్ణ, బాలగోని నరసింహ, భూపతి నరసింహ, గోపగోని సహదేవ్ బాలగోని శంకర్ పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** నిర్దేశిత గడువులోగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి చేయాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో జరుగుతున్న సర్ ప్రక్రియను, బిఎల్ఓల పనితీరును వారు పరిశీలించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అర్హులైన ఓటరు జాబితా నుంచి మిగిలిపోకుండా, ఇంటింటికి వెళ్లి పూర్తి స్థాయిలో ధృవీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను త్వరితగతిన తిరిగి స్వీకరించి, డిజిటలైజేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు వేగవంతం చేస్తామని బిఎల్ఓలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కుంభం రాజేందర్, కొండపల్లి దిలీప్ రెడ్డి, షేక్ జహీర్, నాయకులు అబ్దుల్ రహీం, ధరావత్ వీరన్న నాయక్, నాగెల్లి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



## ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడికి అత్యంత శక్తివంతమైన వజ్రాయుధం వంటిదని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు. శనివారం తొలి ఏకాదశి పర్వాదినాన్ని పురస్కరించుకుని కోదాడ పట్టణం పెరిక హస్టల్ ప్రాంగణంలో నిర్వహించిన పెరిక కులస్తుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాటాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ముఖ్యంగా పెరిక కుల బిడ్డలు వెంటనే ఫారాలు నింపి బిల్‌వోలకు అందించి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కందుల చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, పెరిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్ధన్, బత్తిని కృష్ణమూర్తి, నాళం రాజన్న పాల్గొన్నారు.

## ఆపద వస్తే... పోలీస్ అక్కకు ఫోన్ చేయండి!



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మహిళలు,బాలికల భద్రతే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన పోలీస్ అక్క కార్యక్రమంలో భాగంగా శనివారం కట్టంగూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.స్థానిక ఎస్ఐ మునుగోటి రవీందర్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ కానిస్టేబుల్ గద్దపాటి అనుష విద్యార్థినులకు కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్,బాల్య వివాహాల నివారణ, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఏఎస్ఐ నాయిని శ్రీనివాస్,పోలీసు సిబ్బం ది, కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహనతోనే...




**ప్రజాపక్షం/నకిరేకల్ :** పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే నేర రహిత సమాజ స్థాపన సాధ్యమవుతుందని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ సెల్ చైర్మన్ మంజుల సూర్యవార్ అన్నారు.శనివారం కట్టంగూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మండల లీగల్ సర్వీస్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత న్యాయవ్యవస్థ ప్రపంచంలోనే అత్యున్నతమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డాక్టర్ శేరి చత్రపతి,పులి పాపయ్య,నోముల గోవింద రాజు,కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్,ఏఎస్ఐ నాయని శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**ప్రజాపక్షం/డిండి;** తొలి ఏకాదశి పురస్కరించుకొని శనివారం డిండి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో శ్రీ హరిత సోమనాదేశ్వర శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూం నర్సింహారెడ్డి ప్రభావతి, తూం యాదవరెడ్డి రజిత, ఎర్పుల నిరంజన్ లక్ష్మమ్మ, బాత్క అంజయ్య బాలింగమ్మ తదితరలు వ్రతాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా రవీందర్ రెడ్డి



**ప్రజాపక్షం/వేములపల్లి:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రేగట్టీ రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతను కా పాడుతూ ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నా రు. తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ బాధ్యతలు ఇచ్చిన ఎమ్మెల్యే బిఎల్ ఆర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ నియోజకవర్గ పట్టణ, మండల పార్టీ అధ్యక్షుల నియామకం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు నియామకం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ శనివారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మిర్యాలగూడ వన్‌టౌన్ అధ్యక్షుడిగా కోడిరెక్క ఇంద్రకుమార్, టూటౌన్ అధ్యక్షుడిగా మోయిజ్, మిర్యాలగూడ మండల అధ్యక్షులుగా గుండు నరేందర్ గౌడ్, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులుగా రేగట్టె రవీందర్‌రెడ్డి, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడిగా కొర్ర నాగునాయక్‌లను నియమిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు.

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు నోముల ప్రవీణ్ జన్మదినం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మాజీ సర్పంచ్ గంగుల రాజిరెడ్డి, శంబాల వెంకన్న, నోముల విష్ణు, కోయగూర సాయి, ఆవుల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా కార్యదర్శిగా డాక్టర్ డి.కిషన్

**ప్రజాపక్షం/రామన్నపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ డి.కిషన్ శనివారం జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరు గతంలో కూడా జిల్లా అధ్యక్షుడిగా,జిల్లా కార్యదర్శిగా పనిచేసి మూడవ పర్యాయం మళ్లీ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం అభినందిస్తూ నిరంతరం సభ్యుల సమస్యల పరిష్కారం చేయడంలో ముందుండాలని, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు.

## ప్రణాళికాబద్ధంగా గ్రామాల అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/నిడమనూరు:** గ్రామాల లో మౌలిక వసతులు కల్పిస్తూ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. అంతకుముందు ముకుందాపురం సోమవారి గూడెం గ్రామాలలో 10 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన శ్రీ శక్తి భవనాలను సోమరి గూడెం వెంకటాపురం గ్రామాలలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు, 2.98 కోట్ల రూపాయలతో నిడమనూరు నుండి వెనిగండ్ల మీదుగా రాజన్న గూడెం వరకు నిర్మించిన బిటి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం మాజీ ఎంపీపీ హనుమంతరావు,మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ మేరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ నూకల వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్,పోలే డేవిడ్,ఎడవల్లి వల్లపు రెడ్డి,సర్పంచులు సింగం రామలింగయ్య,సలికంటి పద్మ సత్యం,లింగంపల్లి రవి,చిత్రం సంతోష్ కుమార్,కృష్ణవివేక్ కొంచెం దేవేందర్,సురుగురు చంద్రశేఖర్,చిట్టిమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**ప్రజాపక్షం/దేవరకొండ;** నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శనివారం దేవరకొండ పట్టణంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. దేవరకొండ ఎస్‌హెచ్‌వో ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక డాగ్ స్క్వాడ్‌తో కలిసి రంగంలోకి దిగారు. నిషేదిత మత్తు పదార్థాలు(గంజాయి, డ్రగ్స్) విక్రయాలు, రవాణాను అరికట్టడమే లక్ష్యంగా ఈ సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రధాన బస్టాండ్ పరిసర ప్రాంతాలు క్షుణ్ణంగా తనిఖీ లు చేశారు. అనుమానాస్పద వ్యక్తులను, సంచులను డాగ్ స్క్వాడ్ సాయంతో తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల సంస్కృతిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎవరైనా నిషేదిత పదార్థాలను విక్రయించినా, రవాణా చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని కోరారు.

## మందుల సామేల్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



**ప్రజాపక్షం/మునుగోడు:** కుల,మతాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న కోమటిరెడ్డి బ్రదర్స్‌పై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన వ్యాఖ్యలను మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మాట్లాడారు.ఎమ్మెల్యే మందుల సామెల్ కోమటిరెడ్డి బ్రదర్స్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిను విమర్శించే స్థాయి మందుల సామెల్ కు లేదన్నారు. రాజగోపాల్ రెడ్డి ఒక ప్రాంతానికే పరిమితం కాదని,యావత్తు తెలంగాణ ప్రజలు ఆయన వైపు చూస్తున్నారన్నారు. ఈసమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి,నాయకులు జాల వెంకన్న యాదవ్, పందుల భాస్కర్, పందుల నరసింహ,మాధగోని రాజేష్ గౌడ్, పాలకూరి యాదయ్య గౌడ్,కుంభం చెన్నారెడ్డి, మిరియాల వెంకన్న తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ సర్పంచులు ఏర్పుల మోహన్ బాబు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రాజీనామాతో సంబరాలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నీట్ పేపర్ లీకేజీ పై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో శనివారం నేరేడుచర్ల పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇది విద్యార్థుల విజయమని, నైతిక విలువలు ఉంటే పేపర్ లీక్ అయిన రోజునే మంత్రి రాజీనామా చేయాల్సిందన్నారు. ప్రపంచంలో ప్రజా ఉద్యమాలే గెలిచాయి తప్ప నియంతృత్వ ప్రభుత్వాలు ఎప్పుడు గెలవలేదన్నారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ ధనుంజయ నాయుడు, రాపోలు నవీన్‌కుమార్, లక్ష్మి, పల్లెపంగు నాగరాజు, చిలకరాజు శ్రీను, తక్కెళ్ల నాగార్జున, కొమ్రాజు వెంకట్, యడవెల్లి అరుణ్ పాల్గొన్నారు.



## లక్ష్మాపురం గ్రామంలో పాఠశాల పునః ప్రారంభం

**ప్రజాపక్షం/రామన్నపేట :** మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌ను ఎమ్మెల్యే ఆదేశం మేరకు మరియు లక్ష్మాపురం గ్రామ ప్రజా ప్రతినిధులు డీఈఓని కలిసి సమస్యను వివరించారు.వారి యొక్క సూచన మేరకు పాఠశాల పున ప్రారంభం నిర్ణయం తీసుకోవడం జరిగింది. డీఈఓ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను పాఠశాలకు కేటాయిస్తారని తెలియజేశారు. పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో లక్ష్మాపురం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్ , కొత్తగూడెం సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్స్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కొత్తగూడెం వార్డు సభ్యులు జవ్వాజి కిషోర్ కుమారుని శనివారం ఆరవ తరగతిలో చేర్పించారు.





## గడువులోగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/హాలియా:** ఓటరు జాబితా సవరణను గడువులోగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.శనివారం హాలియాలోని మున్సిపల్ కార్యాలయంలో సర్ కార్యక్రమంపై బీఎల్ఓ, బి ఎల్ ఎ లతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్హులైన ఓటర్ పేరు జాబితాలో నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు.కొత్త ఓటర్ల నమోదు చిరునామా మార్పులు సవరణలు మరణించిన వారి పేర్ల తొలగింపు తదితర అంశాలను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు.సర్ ఓటర్ నమోదు ప్రక్రియ లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సిబ్బంది అత్యంత పకడ్బందీగా దీనిని గడువులోగా పూర్తి చేసి సహకరించాలని కోరారు.

## ఎజిఎం క్వాలిటీ కంట్రోల్ ఇన్‌కంబెన్సీ బోర్డు ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఏజీఎం ల కోసం ఏర్పాటు చేసిన తొలి ఇన్‌కంబెన్సీ బోర్డు ఏర్పాటు చేయడం అభినందనీయమని భారత ఆహార సం స్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు.శనివారం పట్టణంలోని డివిజన్ కార్యాలయంలో అధికారుల సేవలను చిరస్థాయిగా గుర్తుంచుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఇన్‌కంబెన్సీ బోర్డును శనివారం సం స్థ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ రాఘవేంద్ర సింగ్ సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈసందర్భంగా సంస్థ డీ ఎం సువీన్ కుమార్ మాట్లాడుతూ ఏజీఎం కోసం ఏర్పాటు చేసిన తొలి ఇన్‌కంబెన్సీ బోర్డు ఏర్పాటును అభినందించారు. ఈకార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు ప్రకాశ,సజిత్ కుమార్,కలైసెల్వి ఏజీఎం టెక్నికల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఫరీద్,సంస్థ ఉద్యోగులు దిలీప్,సతీష్ రెడ్డి,గోపయ్య,రంజిత్ పాల్గొన్నారు.

## ఎరువులు అందజేయాలని వినతి



**ప్రజాపక్షం/మునుగోడు :** మండలంలోని రైతులకు సరిపడా యూరియా అందజేయాలని మండల రైతులు ప్రజా సేవకులు ఏడిఏ కు వినతి పత్రాన్ని శనివారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ యూరియా దొరకక రైతుల ఇబ్బందులు ఒకెత్తయితే ఎల్ నినో వల్ల వర్షాలు పడక రైతులకు బాధలు రెండింతలు అయ్యాయని అన్నారు. పత్తి పైరుకు గాని వరి పైరుకు గాని యూరియా డిఎపి కచ్చితంగా అవసరం కానీ రైతుకు కొనుక్కుందాం అన్నా దొరకడం లేదని అధికారులకు విన్నవించారు. బోయ లింగస్వామి,నక్కలగోని గణేష్, దోటీ రామకృష్ణ,జింకల వేంకటనరసింహ,ఇప్పర్తి ఉపసర్పంచ్ అనిమల్ల నాగరాజు,బంగారు రవి,చీమల వరుణ్,జుట్టు అనిల్,దోటి వెంకటేష్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** వనమహోత్సవంలో అధిక మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోదాడ డిఎల్‌పివో పార్థసారథి అన్నారు. శనివారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో వన నర్సరిని, పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా నర్సరీలో ఎన్ని మొక్కలు పెంచారు అనే విషయమై అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్మూలన చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.



## కబ్జాలకు గురైన కుంటలు కాపాడాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూర్ మండలంలోని గిరి బోయినగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల మేడికుంటపల్లి, గిరిబోయిన గూడెం లలో గల రెండు కుంటలు కబ్జాలకు గురైనట్లు కుంటలను వెంటనే సర్వే చేసి సరి హద్దులు ఏర్పాటు చేసి కుంటలను కబ్జా కోరుల నుండి కాపాడాలని కోరుతూ తహసిల్దార్ రాజేంద్ర ప్రసాద్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగు సింధూజ, ఉప సర్పంచ్ పన్నాల సౌజన్య రెడ్డి, వార్డు మెంబర్లు గన్న యుగంధర్ రావు, కొత్తపేట విజయ, జక్క కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జల బిందెలతో తొలి ఏకాదశి పర్వదినం



**ప్రజాపక్షం/చింతలపాలెం** : మండలం కేంద్రంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయం, బొడ్రాయి, ముత్యాలమ్మ దేవతలకు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జలాభిషేకం, పూజలు నిర్వహించారు. ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురువాలని, పంటలు మంచిగా పండాలని సమాజ శ్రేయస్సు కోరుతూ దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, దేవాలయ చైర్మన్ హుస్సేన్, దేవాలయ అర్చకులు మహేష్ శర్మ, లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకటరెడ్డి, నాయకులు మల్‌రెడ్డి కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, వీరంరెడ్డి పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి పూజలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : తొలి ఏకాదశి సందర్భంగా శనివారం పట్టణ పరిధిలోని పానగల్లో గ ల శ్రీ చాయ సోమేశ్వరాలయంలో పలు ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఛాయా సోమేశ్వరాలయ కమిటి సభ్యులు కోడదల ఎల్లయ్య, పాల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుండగోని శ్రీను పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : తొలి ఏకాదశి పండుగ సందర్భంగా శనివారం పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# రైతుల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి



**ప్రజాపక్షం/త్రిపురారం** : రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని కంపసాగర్ గ్రామ పరిధిలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ అనుసంధానంగా రెండు ఎకరాల విస్తీర్ణంలో మార్కెట్ సబ్ యార్డ్ కు ఫ్లోరింగ్,ఫినిషింగ్ పనులకు 95 లక్షల రూపాయల వ్యయంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జేవిరెడ్డి మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురవకపోవడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ఉన్న నీటిని పొదుపుగా వాడుకుంటూ మెట్ట పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,నిడనూరు మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,హాలియా మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,స్థానిక సర్పంచ్ కొండా రామా దేవి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లంపల్లి జానయ్య పాల్గొన్నారు.

# పిఎం శ్రీ పాఠశాలల్లో బాలికల వికాసానికి ప్రత్యేక కార్యక్రమాలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :పీఎం శ్రీ పాఠశాలల్లో బాలికల వికాసానికి ఉపయోగపడే కార్యక్రమాలను అమలు చేయాలని జిల్లా విద్యాధికారి పి. సుశీందర్ రావు పేర్కొన్నారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలోని 43 పాఠశాలల్లో విద్యార్థుల శారీరక,మానసిక వికాసానికి దోహదపడే కార్యక్రమాలు పారదర్శకంగా జరగాలన్నారు. బాలికల సమగ్ర అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తల్లిదండ్రులు, సమాజం సహకారంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించి విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచాలని కోరారు. డిజిటల్ తరగతులు, అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు,సైన్స్ ల్యాబ్‌లను విరివిగా వినియోగించి విద్యార్థులకు సాంకేతిక, శాస్త్రీయ అవగాహన పెంచాలని ఆదేశించారు.మండల విద్యాధికారులు పాఠశాలల పర్యవేక్షణ పెంచి ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్థిక,గణాంక అధికారి ఎం. బాలాజీ నాయక్,సెక్టోరియల్ అధికారులు కత్తుల అరుంధతి,అండెం శ్రీనివాస్ గౌడ్,ముచ్చర్ల శ్రీనివాస్,కత్తుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో విలువైనది ఓటు



**ప్రజాపక్షం/చింతపల్లి** : ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు అని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటర్ జాబితాలో ఓటు హక్కు ఉండేల చర్యలు తీసుకోవాలని, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల పరిధిలోని తీదేడు, మల్లారెడ్డిపల్లి, తక్కళ్లపల్లి, వింజమూరు గ్రామాల్లో శనివారం బాలునాయక్ పర్యటించి సర్ కార్యక్రమంపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ తహసిల్దార్,బీఎల్ఓలు, బీఎల్ఏలు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమై ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన పౌరుడు తన ఓటు నమోదు, వివరాల సవరణ వంటి ప్రక్రియలను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేసుకోవాలని ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి , కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల రఘుమారెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, వింజమూరు గ్రామ సర్పంచ్ యాచారం యాదయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాయక్ పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలపై దృష్టి

**ప్రజాపక్షం/మునగాల:** రైతులు వరి పంటలనే కాకుండా ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి, డిప్యూటి సిఈవో మహాలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని నర్సింహాపురం, ముకుందాపురం, నారాయణగూడెం, కృష్ణానగర్, విజయరాఘవపురం, నర్సింహులగూడెం గ్రామాల్లో జరిగిన రైతులకు జరిగిన అవగాహన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. కృష్ణానగర్ లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల పంటలపై జరిగే నష్టాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రమేష్ దీన్‌దయాల్, మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు, ఎంపివో నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, సునిత పాల్గొన్నారు.



## కూరగాయల సాగు లాభదాయకం

**ప్రజాపక్షం/అనంతగిరి:** రైతులు తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేస్తూ మేలైన యాజమాన్య పద్ధతులైన మల్చింగ్, బిందు సేద్య, సేంద్రియ పద్ధతులు, పందిరి సాగు మొదలైనవి పాటించాలని ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యంరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సాగవుతున్న కూరగాయల తోటలను సందర్శించి మాట్లాడారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చే పందిరి సాగు, మల్చింగ్, బిందు సేద్యం, నీటి కుంటలు, కూరగాయల నారు మొదలైన రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు గుడిమెట్ల శ్రీనివాసరావు, వెంకటరమణ, జిక్కుల వెంకన్న పాల్గొన్నారు.



## బిటి రోడ్డు పనుల పరిశీలన

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : మున్సిపాలిటి పరిధిలోని 16వ వార్డులో ఖమ్మం రోడ్డు వరకు వెళ్లే ప్రధాన రహదారి బిటి రోడ్ నిర్మాణ పనులను శనివారం ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డు సమగ్రాభివృద్ధే లక్ష్యంగా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి వేణుగోపాల్, కౌన్సిలర్లు కుంభం రాజేందర్ పాల్గొన్నారు.

## ప్రతీ వార్డులోనూ సమస్యలు పరిష్కారం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : మున్సిపాలిటిలోని ప్రతి వార్డులో సమస్యలను పరిష్కరిస్తామని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శనివారం పట్టణంలోని 32వ వార్డులో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి వారు మాట్లాడారు. ప్రభుత్వ సహకారంతో సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో ఎలాంటి అలసత్వం ఉండబోదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కుంభం రాజేందర్, కొండపల్లి దిలీప్ రెడ్డి, షేక్ జహీర్ పాల్గొన్నారు.

## ఎర్ర సత్యం జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజలే కుటుంబంగా భావించి తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన యోధుడు, పాలమూరు ముద్దుబిడ్డ ఎర్ర సత్యం జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి భావపూర్వక నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రజల హక్కులు, శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన ఎర్ర సత్యం సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్, యడవల్లి సైదీశ్వర్ గౌడ్, పున్న రాములు, పిల్లలమర్రి రవి కుమార్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## పట్టణంలో ఇగ్బాల్ మీనర్ నిర్మించాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : పట్టణంలో ఏదైనా ఒక చౌరస్తాలో ఇక్బాల్ మినార్ నిర్మించాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్‌కు మైనార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. భువనగిరి పట్టణంలో గత కొంత కాలం నుండి మైనార్టీలకు తమ తమ హక్కుల కొరకు నిరసన తెలియజేయడానికి పోరాటానికి ఒక స్థూపం ఉండాలని ఆ స్థూపానికి ప్రముఖ గేయ కవి రచయిత సారే జహాసే అచ్చా జాతీయ గీత లాపన చేసిన కవి ఇక్బాల్ పేరు పెట్టి ఇగ్బాల్ మినార్ నిర్మించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అవైస్ చిస్తి, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజార్, మున్సిపల్ కౌన్సిలర్లు సుమయ్య, తపస్సు షఫీక్ అహ్మద్, తాహెరా బబ్లు, ఎండి బుర్హాన్, నజియా రెహమాన్, జహంగీర్, ఎండి సుజాయతలీ పాల్గొన్నారు.